www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 17, ఆగస్టు 2024 పేజీలు: 04



# వర్షానికి రోడ్డు జలమయం

## ఇబ్బందిపడుతున్న వాహనదారులు, ప్రజలు..

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మనీష్ కుమార్, (జహీరాబాద్ టౌన్)–ఆగస్టు 16:

జహీరాబాద్ మున్సిపాలిటీలోని రంజోల్‌లో భారీ వర్షం కురవడంతో పాత హైద్రాబాద్–ముంబై హైవే రోడ్‌పై నీరు నిలిచిపోవడంతో వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు వివరించారు. రోడ్డు కి ఇరుపక్కల నిర్మించిన డ్రైనేజీలోకి నీరు చేరడం లేదు అని అన్నారు.అందు వల్ల నీరు రోడ్డు పై నిలిచిపోతుంది. నీరు రోడ్డు పై నిలువ కుండా డ్రైన్‌లోకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బందిని కోరుతున్నాను.



# బ్యాంకర్లు ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలి

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాలిక ప్రకారం బ్యాంకర్లకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సంప్రదింపుల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

2016 తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగు నీటి లభ్యత పెరిగి వ్యవసాయంతో పాటు రైతుల ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. అదేవిధంగా

మిగతా 2లో..






# చెరువులు నింపరేంటి?

- కృష్ణమ్మ పొంగిపొర్లినా నీటిని ఎత్తిపోయడంలో సర్కారు విఫలం
- చెరువులను సందర్శించిన బిఆర్ఎస్ నాయకుల బృందం

2లో..





# బ్యాంకర్లు ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

రైతుల రుణమాఫీ సైతం జరిగి బ్యాంకుల రుణాలు అన్ని తిరిగి జమ అయ్యాయని, అందువల్ల అదేస్థాయిలో బ్యాంకర్లు రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. రైతు రుణమాఫీ ద్వారా వనపర్తి జిల్లాలో దాదాపు 400 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, వ్యవసాయ రుణాలు మాత్రం 10 శాతం దాటలేదని వాపోయారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 3454.92 కోట్లు వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోగా జూన్, 2024 వరకు కేవలం 324.92 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు కావాలని, వ్యవసాయ రుణాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రుణ సదుపాయం ఉన్న రంగాలపై యువతకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు పంట రుణాలకు వెళ్ళినప్పుడు ఇబ్బందులు పెట్టకుండా రుణాలు ఇవ్వాలని సూచించారు. కొన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని, ఇంతకు ముందు రుణాలు పొంది రుణమాఫీ జరిగిన తర్వాత తిరిగి రుణాలు అడిగితే అభ్యంతరాలు పెడుతున్నాయని



కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అసైన్డ్ ల్యాండ్, లావుని పట్టా భూములకు రుణాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలక్టర్ అసైన్డ్ భూములు, లావుని పట్టాలు ఇచ్చింది ప్రభుత్వమే, ప్రభుత్వం వాటిని తిరిగి తీసుకునేది ఉంటే నష్టపరిహారం చెల్లిస్తారు అలాంటప్పుడు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని బ్యాంకర్లను ప్రశ్నించారు. అసైన్డ్ భూములు ఇంకొకరికి అమ్మడానికి వీలు లేదు కానీ వ్యవసాయ రుణం తీసుకోడానికి ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు. అదేవిధంగా రైతులు, మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకునేటప్పుడు డిపాజిట్ కింద లేదా సేవింగ్ కింద అగ్రిమెంట్ చేసుకోవడం సరికాదన్నారు. లబ్ధిదారులకు ముందు వివరించి చెప్పాలని, వారు సమ్మతం ఇస్తే తప్ప బలవంతంగా అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకోవద్దని తెలియజేశారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు సభలు ఏర్పాటు చేయడం జరుగుచున్నాయని, అక్కడ బ్యాంకర్లు హాజరై రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చాలా బ్యాంకులు డిపాజిట్లకు తగ్గ రుణాలు (సి.డి.రేషియో) పాటించడం లేదని అన్నారు. సి.డి.రేషియో ఖచ్చితంగా పాటించాలని బ్యాంకర్లకు సూచించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్, వనపర్తి పట్టణంలోని సమీకృత మార్కెట్ సముదాయంలో కొత్తగా బ్యాంకులు, ఏ.టి యం నెలకొల్పాలని సూచించారు. ఈ సమావేశంలో యల్.డి. ఒ రిజర్వ్ బ్యాంక్ రెహమాన్, నాబార్డ్ ఏ.జి.యం మనోహర్ రెడ్డి, ఏపీజీవిబి ఆర్.యం రంజిత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, యూనియన్ బ్యాంక్ ఏ .జి.యం మురళీ, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు, కొంతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉద్యాన కళాశాల విద్యార్థులు

- అసోసియేట్ గ్రీన్ డాక్టర్ సైదయ్య

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాస్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో తమ కళాశాలకు చెంది న విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అండర్ 23 బాలుర విభాగంలో షాట్ పుట్, డిస్కస్త్రో అథ్లెటిక్స్ లో ఏ.అరుణ్ కుమార్ ప్రథమ స్థానం, అండర్ 23 బాలి కల విభాగంలో లాంగ్ జంప్ క్రీడలో జి. హారిక ప్రథమ స్థానం పురుషుల విభాగం పరుగు పందెంలో 1500 మీటర్ల లో పి. వంశీకృష్ణ ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు నేడు, రేపు మెదక్ జిల్లా లోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపా రు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే క్రీడల్లో తమ కళాశాల విద్యా ర్థులు మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభా వం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ రాజశేఖర్ అసోసియేట్ ప్రొఫెసర్ పూర్ణిమ మిశ్రా ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.

# చెరువులు నింపరేంటి?

- కృష్ణమ్మ పొంగిపొర్లినా నీటిని ఎత్తిపోయడంలో సర్కారు విఫలం
- చెరువులను సందర్శించిన బిఆర్ఎస్ నాయకుల బృందం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

తలాపునే కృష్ణమ్మ పొంగి పొరలి శ్రీశైలం, నాగార్జు నసాగర్ డ్యాములు నిండి వరద నీరంతా సముద్రంలో కలిసిపోతున్నా రాష్ట్ర సర్కారుకు మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పలు స రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్‌ల నేతృ త్వంలో పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి శుక్రవారం చె రువులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ ఏడాది ఎగువన కురిసిన భారీ వర్షాలకు భారీ వరదలు వచ్చి కృష్ణమ్మ పొంగిపొరలి శ్రీశైలం గేట్లు ఎత్తడంతో పాటు నాగార్జునసాగర్ డ్యాం నిండి నీటిని సముద్రంలోకి వదిలారని గుర్తు చేశారు. వరద ప్రవా హం అధికంగా ఉన్న సమయంలోనే శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా ఎల్లూరు నుండి మోటార్ల ద్వారా నీటిని లిఫ్ట్ చేసి గుడిపల్లి రిజర్వాయర్ ను నింపిన తర్వాత అక్కడి నుంచి మెయిన్ కెనాల్ ద్వారా ఎంజె3 కాల్వ ద్వారా వనపర్తి టౌన్, రూరల్ చెరువుల నింపే అవకా శం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నీటిని ఎత్తి పోయడానికి నాలుగు పంప్ హౌస్‌లు సిద్ధం చేసి ఉం డగా నీటిని నింపేందుకు మరిన్ని రిజర్వాయర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ అవగాహన లేని ప్రభుత్వంలో ప్రజాప్రతిని ధులుగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలకు ఏమాత్రం అవగా హన లేదని విమర్శించారు. వర్షాకాల సీజన్ వెళుతున్న ప్పటికీ నేటికి కూడా చెరువులు నింపకపోవడంతో రైతు లు తుకాలు పోసి నాట్లు వేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సమయానికి చెరువులు నిండి మత్తడి దుంకేవని రైతులు ఆనందంగా నాట్లు వేసేవారని అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. రుణమాఫీ పేరుతో మాయ మాటలు చెబుతూ కాలం గడుపుతున్నారని తక్షణమే రైతులకు న్యాయం చేయాలని లేదంటే బిఆర్ఎస్ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచె రవి, నాగన్న యాదవ్, బండారు కృష్ణ, రహీం, తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాయకులు దేవర్ల నరసింహ, రఘువర్ధన్ రెడ్డి, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.





## మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

ఫోకస్ న్యూస్, కుత్బుల్లాపూర్ ఆగస్ట్ 16:

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో సూరారంలోని, విలేజ్ విశ్వకర్మ కాలనీ కమ్యూనిటీ హాల్ లో మాజీమంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ మల్లారెడ్డి మహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు నిర్వహించడం జరిగిందని, డాక్టర్ సంస్కృతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులకు మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైద్య సేవలే కాకుండా హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన వారికి కూడా ఉచితంగా సేవలు అందించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అస్మిత, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## మౌనిక బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:

గ్రీన్ సిటీ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో మౌనిక బ్యూటీ పార్లర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బోడుప్పల్ 5 వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన మౌనిక బ్యూటీ పార్లర్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చంద్ర గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు..

### తొర్రూర్ సీఐ కే జగదీష్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16

పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్దట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగావిచ్చలవిడిగా ఆటోలను పార్కింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు పట్టణ సిఐ కే జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ విధిగా వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను కలిగి ఉండాలని ఓనర్ యొక్క వివరాలు కనిపించేలా నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని, అడిగిన వెంటనే పోలీసు వారికి అన్ని డాక్యుమెంట్లను అందించి సహకరించాలని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు లయన్స్ క్లబ్ ఆవరణలో వయోవృద్ధుల ఉచిత వైద్య శిబిరం

### డాక్టర్ పి కిరణ్ కుమార్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ తొర్రూర్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16



పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల లయన్స్ క్లబ్ ఆవరణలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో 60 సంవత్సరాలకు పైబడిన స్త్రీ పురుషులకు వయోవృద్ధుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ శిబిరం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, హాజరైన వయోవృద్ధులకు బి పి షుగర్ పరీక్షలు నిర్వహించి అందుకు తగిన ఆయుర్వేదిక్ మందులను కూడ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ వయవృద్ధులే కాకుండా వివిధ గ్రామాలకు చెందిన వయోవృద్ధులు కూడా సద్వినియోగం చేసుకోవచ్చుని తెలిపారు.

# ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి షరతులు లేకుండా పొలం పాస్ బుక్ ఉంటే రుణమాఫీ వర్తింపజేయాలి

### ఇరుగు జానేష్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 16:

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం కేంద్రంలోని రైతు రుణమాఫీ ల గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు ప్రతి రైతుకు ఎలాంటి షర్తులు లేకుండా రైతుకు పొలం పాసు బుక్కు ఉంటే ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని మొదటి దశ లక్ష రూపాయలు రెండవ దశ లక్ష యాభై వేలు మూడోదశ రెండు లక్షలు ఇలాంటివి మొదటి దశలోనే లక్ష రూపాయలు లోని కొంతమంది రైతులకు రేషన్ కార్డులు లేవని నిలిపివేయడం జరిగింది. లక్ష 50 వేలు అది కూడా అలాగే నిలిపివేశారు ఇప్పుడు మూడో దశలో రెండు లక్షలు రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు అలాగే ఒక తండ్రి ఆడపిల్లలకు ఎంతో కొంత పొలం పెడితే ఆ పొలంపై రైతు రుణమాఫీలు



రాక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు ఇలాంటివన్నీ లేకుండా డైరెక్ట్ గా వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు మరియు మండల నాయకులు ఎస్కే షరీఫ్ ఎస్ కే నభి నాగ భూషణం మరి ప్రేమ్ కుమార్ మంద నాగరాజు ఖండించడం జరిగింది.

# వైద్యులకు రక్షణ కల్పించాలి





### –సీనియర్ రెసిడెంట్ డాక్టర్ మనిషా

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకే ప్రాణరక్షణ లేకుండా పోతోందని ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకొచ్చి వైద్యులకు రక్షణ కల్పించాలని సీనియర్ రెసిడెంట్ డాక్టర్ మనిషా కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి సీనియర్ రెసిడెంట్ వైద్యులు, వైద్య విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ చేశారు. రాజీవ్ చౌరస్తాకు చేరుకుని కోల్ కతా ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పశ్చిమ బెంగాల్ లో మహిళా డాక్టర్ పై అత్యాచారం, హత్య జరిగిన కేసులో వారం రోజులు గడుస్తున్న ఇంతవరకు ఏలాంటి పురోగతి సాధించ లేదన్నారు. గురువారం రాత్రి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోల్ కతాలో వైద్యులు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా దాదాపు 3 వేల మంది రౌడీలు వైద్యులపై, జర్నలిస్టులపై దాడి చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ బెంగాల్ హైకోర్టు మహిళ డాక్టర్ అత్యాచారం కేసులు సిబిఐకి అప్పగించి విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాణాలు కాపాడే వైద్యులకే ప్రాణ రక్షణ లేకుంటే స్వేచ్ఛగా వైద్యం ఎలా చేయగలమని భయాందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సెంట్రల్ హెల్త్ కేర్ ప్రొటెక్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సక్రు నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వెంకట్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# దుగ్యాల సేవలు చిరస్మరణీయం

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16



మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు.

మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు జయంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ .... బి ఏ ఎం ఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు, గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు. ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ట్రస్ట్ సభ్యులు వల్లపు రాజు, మిట్టకోలన్ లక్ష్మణ్, ఇట్టే సోమిరెడ్డి,అశోక్ రెడ్డి,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

### కేకేసి మహిళ విభాగం మరియు భవన నిర్మాణ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత డిమాండ్.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 16:



మహిళలపై అసభ్యంగా మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని, కేకేసి మహిళ విభాగం మరియు భవన నిర్మాణ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత డిమాండ్ చేశారు. శుక్రవారం మారేడుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఉచిత ఫ్రీ బస్సు ను వ్యతిరేకిస్తూ, మంత్రి సీతక్క ను విమర్శిస్తూ, మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని, తక్షణమే క్షమాపణ చెప్పకపోతే కేటీఆర్ కు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు కేటిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, కేటీఆర్ మాటలను వెనక్కి తీసుకోని, మహిళలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, బి.ఓ.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, బి.ఓ.సి ప్రధాన కార్యదర్శి తిరుపతి, ప్రధాన కార్యదర్శి పి. సామేలు, కృష్ణ, వెంకటేష్, యాదగిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసత్వ వాటాదారుల సమస్యలను పరిష్కరించాలి

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన వీఆర్ఏలు



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16

పట్టణ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వీఆర్ఏలు వారసత్వ వాటాదారుల సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన కాలం నుండి గుర్తూరు గ్రామంలో వీఆర్ఏలుగా సమాన వాటదారులుగా మా తాతలు తండ్రులు, వారి వారసులమైన మేము సమాన భాగాలుగా కొనసాగుతుండగా తేదీ 8-8-2023 రోజున స్థానిక తొర్రూర్ ఆర్డీవో ఎమ్మార్వో లు వీఆర్ఏ పట్టాదారులు వాటాదారులమైన మాకు నోటీసులు పంపించి మాతో సంతకం చేయమని మమ్మల్ని అడగగా మాకు ఉద్యోగమే బతుకుదెరువు మాకు ఉద్యోగం లేకుంటే జీవనాధారం లేదని బ్రతిమిలాడగా మీ ఉద్యోగం ఎక్కడికి పోదు, మేము మీ బాధ్యత తీసుకుంటామని మాకు హామీ ఇచ్చారు. ఇంతకుముందు లాగానే సమాన వాటాలు ఉంటాయని హామీ ఇచ్చారు కానీ, వాటిని అమలు చేయకుండా మాకు న్యాయం చేయక కాలయాపన చేస్తుండడంతో ప్రస్తుతం మా వాటా గురించి మా ఉద్యోగం గురించి ఆర్డీవో ఎమ్మార్వోలను అడగగా మాకు సంబంధం లేదని అనడంతో, పలుమార్లు ఆర్డిఓ ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చినా కూడా మా సమస్య పరిష్కారం కాకపోవడంతో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిరసనకు దిగామని వీఆర్ఏలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు రావాల్సిన జీతం డబ్బులు, మా వాటాలు మాకు ఇప్పించాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో మా సమస్యలను పరిష్కరించెంతవరకు పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని మండలాల వీఆర్ఏలను సమన్వయం చేసుకొని రిలే నిరాహార దీక్షలకు దిగుతామన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వాటాదారుల సంఘం అధ్యక్షులు షేక్ షరీఫ్, చెట్టబోయిన సంపత్, సంతు, రామచంద్రు పత్తేపురం నుండి హుస్సేన్, సైదా, మొయినుద్దీన్, కాసిం సాయి తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ లో హిందువుల పై జరిగే మారణకాండకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తొర్రూర్ పట్టణంలో హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాడుల్లో మరణించిన హిందువులకు నివాళులర్పి పట్టణంలో ర్యాలీని గాంధీ సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద ఇరవై నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మైనార్టీగా ఉన్న హిందువులపై మూకుమ్మడి దాడులు చేస్తూ మారణకాండను సృష్టించారని ప్రభుత్వం ఈ దుశ్చర్యపై చర్యలు తీసుకునేంతవరకు ప్రతి ఒక్కరు తమ నిరసన గళాన్ని చాటాల్సిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు. హిందూ ఐక్య వేదిక పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా బంద్ లో భాగంగా నేడు వ్యాపార సంస్థలు హోటల్లు బంద్ లు పాటించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కస్తూరి పులేందర్ వివిధ సంఘాల బాధ్యులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ బాధ్యులు తోట శ్రీనివాస్ రాంబాబు పస్తం సాంబ తుర్పాటి వెంకటేశ్వర్లు తూర్పాటి మెండిస్,అలిషేరు రవి, రాజస్థాన్ యువ మంచ్ కేవ్ సింగ్,జబ్బర్ సింగ్, సంతోష్ శర్మ, శివకుమార్, హరిబాబు, జంజీరాల నాగరాజు,మెరుగు రమేష్, తొర్రూర్ పట్టణ గోశాల అధ్యక్షులు, పర్యావరణ ప్రేమికులు దారం కుమారస్వామి, ఆర్గనైజేషన్ అధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవోకు ఉత్తమ అవార్డు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 16

ఈ రోజు పెదవంగర మండలంలో ఎంపీడీవో గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ గారి చేతుల మీదుగా గౌరవ ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ ఉత్తమ అవార్డు అందుకున్న సందర్బంగా ఎంపీడీఓ బోడేపూడి వేణుమాధవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాభివందనాలు తెలియచేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,బానోత్ వెంకన్న,సోమన్న నాయక్, నరేష్,మరియు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

కొడకండ్ల ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 16

ఈరోజు కొడకండ్ల మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ చౌరస్తాలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిని కించపరుస్తూ. హేళన చేస్తూ మహిళలకు ఉచిత ప్రయాణం జీర్ణించుకోలేక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీములపై చులకనగా మాట్లాడడం విడ్డూరమన్నారు మహిళలంటే బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్స్ లు వేసేవాళ్ళు లాగా పోల్చుతూ అవహేళన చేస్తూ మాట్లాడిన కేటీఆర్ కు ప్రజాక్షేత్రంలో బహిరంగంగా మహిళ మణులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్మారపు బిక్షపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ల . మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ . కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్ మండల ముఖ్య నాయకులు.సునిల్ రెడ్డి, నాయకులు హరి గోపాల్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 16

పట్టణం కేంద్రం లోని మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి వర్ధంతి సందర్భంగా శుక్రవారం బిజెపి శ్రేణులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ మాజీ ప్రధాని, భారతరత్న, పద్మవిభూషణ్, ఉత్తమ పార్లమెంటేరియన్, నవ భారత నిర్మాత, వ్యాఖ్యాత, సుకవి, రచయిత, పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని,స్వర్ణ చతుర్భుజితో లక్షలాది కిలోమీటర్ల రహదారులకు అంకురార్పణ చేసిన , మహోన్నత వ్యక్తి అని,సర్వ శిక్ష అభియాన్ తో విద్యారంగంలో చెరగని ముద్రవేసిన మహానేత వాజ్ పేయి అని కొనియాడారు.గ్రామాల్లో గ్రామీణ సఢక్ యోజన పథకం కింద ధేశంలో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లు రహదారులు నిర్మాణం చేశారని,మన ధేశంలో టెలీ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఇంటర్నెట్,సెల్ ఫోన్ ను పరిచయం చేసింది వాజ్ పాయ్ అని తెలిపారు. పోఖ్రాన్ లో అణు పరీక్షలు చేపట్టి భారత శాస్త్రవేత్తలు సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయ్ అని, తెలిపారు. బీజేపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు గా అద్వానీ,జోషి, మోడీ వంటి అనేక మంది నేతలను తయారు చేసిన వాజ్ పాయ్, రాజకీయ భీష్మునిగా అభివర్ణించే వాజపేయి వేలాది మంది ముందు, పార్లమెంటులోనూ కవితాత్మకంగా, జనరంజకంగా, పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించే వారిని తెలిపారు. బ్రహ్మచారిగా ఉండిపోయిన బీజేపీ కురువృద్ధుడు, మంచి కవిగానూ కీర్తి సంపాదించారని,తన రచనలతో భారతీయుల మనసును గెలిచిన జననేత, ఆజన్మాంతం దేశ సేవకై పరితపించిన వాజపేయి గారి వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్, సినీ నటుడు కిన్నెర యాదగిరి,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,రాయపురం రాజకుమార్, ఛలపతీ రాజ్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్, విజయ్ కుమార్,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీనివాస్ చారి, నాగేష్,సాయి, శ్రీనివాస్,

# ఇవి కరెంటు స్తభాలా లేక ఊరి కంబాలా...?

మిర్యాలగూడ / నేటి ఫోకస్ న్యూస్ / ఆగస్టు 15 :



మిర్యాలగూడ పట్టణంలో 28వ వార్డులో గల గీతామందిర్ దగ్గర గల కరెంటు సతభానికి వైర్లు ఊరి తాడ్లలా వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. ఈ వైర్లతో రోడ్డు పై ప్రయాణించే ప్రయాణికులు, కాలని వాసులు ఎంతో ఇబ్బందికి గురి అవుతున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతగానో ఉంది. నిత్యం రద్దీతో ఉండే ప్రదేశం, ముఖ్యంగా చిన్న పిల్లలు సాయంకాలం వేల ఆటలాడుకుంటూ ఉంట్టారు వారికి ఏదైనా, ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యులు? కాబట్టి మన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు, మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని ఇలా కరెంటు స్తంభాలకు కరెంటు వైర్లు వేలాడకుండా తొలగించి కాలని వాసుల సమస్య తీర్చగలరు అని కాలనీ వాసులు వేడుకుంటున్నాము.